కొడంగల్ : శేషవాహనంపై వీధుల్లో ఊరేగుతున్న స్వామివారు

వికారాబాద్ : ఊరేగుతున్న అనంతపద్మనాభస్వామి

సప్త వాహనాలపై ఊరేగిన

కొడంగల్ శ్రీవారు

- తిరుమల తరహాలో ఘనంగా రథసప్తమి వేడుక
- మార్మోగిన గోవిందనామ స్మరణ

కొడంగల్, ఫిబ్రవరి 16 : రథసప్తమిని పుర స్కరించుకొని శుక్రవారం మహాలక్ష్మీవేంకటే శ్వరాలయంలో తిరుమల తరహాలో విశేష పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. కొడంగల్ వేంకటేశ్వరుడు సప్త వాహనాలపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్స వమూర్తులకు ఆలయ అర్చకులు సుగంధద్ర వ్యాలు, తీరొక్కపూలు, పండ్లతో అభిషేకం నిర్వహించారు. మాడ వీధుల్లో ఊరేగిన స్వా మి వారికి దారి పొడవునా భక్తులు మంగళ హారతులు అందించి దర్శించుకున్నారు. ఆల యం భక్తులతో కిటకిటలాడి.. గోవింద నామ స్మరణతో మార్మోగింది. రథసప్తమిని పురస్క రించుకొని విశ్వభారతి హైస్కూల్‌లో విద్యా ర్థులు సూర్యభగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి సూర్యనమస్కారాలు చేశారు.

అనంతపద్మనాభస్వామి ఆలయంలో ..

వికారాబాద్, ఫిబ్రవరి 16 : వికారాబాద్ అనంత పద్మనాభస్వామి ఆలయంలో శుక్ర వారం రథసప్తమి ఉత్సవాలు ఘనంగా జరి గాయి. ఈ సందర్భంగా స్వామి వారిని సప్త వాహనాల్లో ఊరేగించారు. ఈ ఉత్సవంలో పట్టణ పుర ప్రముఖులు, భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొన్నారని ఆలయ ధర్మకర్త పద్మ నాభం, ఈవో నరేందర్ తెలిపారు. వికారా బాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారమేశ్ దంపతులు రథసప్తమి ఉత్సవాల్లో పాల్గొని స్వామి పల్లకీని మోశారు. అనంతరం బుగ్గ రామలింగేశ్వరాలయంలో శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు.

బలపరీక్షకు కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

వీగిన అవిశ్వాసం

- బలపరీక్షకు హాజరు కాని కౌన్సిలర్లు
- 40 రోజుల ఉత్కంఠతకు తెర
- ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్‌గా కొనసాగనున్న కప్పరి స్రవంతి

గట్టి బందోబస్తు

బలపరీక్ష నేపథ్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యా లయం వద్ద పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశా రు. ఇబ్రహీంపట్నం ఏసీపీ పీఎస్ రాజు ఆధ్వర్యంలో మం చాల, యాచారం, ఫార్మాసిటీ సీఐలతో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మున్సిపల్ కార్యాలయ పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేశారు. కార్యాలయాలకు వెళ్లే ప్రధాన రోడ్లల్లో బారికేడ్లను ఏర్పాటు చేశారు.

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 16 : ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతిపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం బలపరీక్షకు కౌన్సిలర్లు ఎవరూ హాజరు కాకపోవడంతో వీగిపో యింది. ఉదయం 11 గంటలకు ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో విశ్వాస పరీక్ష నిర్వహణకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. 11 గంట లకు చైర్‌పర్సన్ వర్గానికి చెందిన కౌన్సిలర్లు కానీ.. ఆమె వ్యతి రేక వర్గానికి చెందిన సభ్యులు కానీ హాజరుకాలేదు. అధికా రులు అరగంట పాటు వేచిచూసినా కౌన్సిలర్లు రాకపోవడంతో సమావేశాన్ని 12 గంటలకు వాయిదా వేశారు. తిరిగి 12 గం టల నుంచి 12:30 గంటల వరకు వెయిట్ చేసినా సభ్యులు రాకపోవడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు ఇబ్రహీం పట్నం ఆర్డీవో అనంతరెడ్డి ప్రకటించి ముగించారు. 40 రోజుల ఉత్కంఠతకు తెర పడింది.

చైర్‌పర్సన్ కప్పరి స్రవంతే..

ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతిపై ప్రవే శపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోవటంతో తిరిగి ఆమెనే చైర్ పర్సన్‌గా కొనసాగనున్నారు. బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన స్రవంతి ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరారు. ఆమెతోపాటు కౌన్సిలర్లు బర్ల మంగ, రమేశ్, భానుబాబులు కూడా ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే, కాంగ్రెస్‌లో ఉన్న ఖానాపూర్ కౌన్సిలర్ శంకరయ్య, ఇబ్రహీంపట్నం కౌన్సిలర్ మోహన్‌నా యక్ బీఆర్ఎస్‌లో చేరారు. ఎన్నికలు ముగిసిన తర్వాత బీఆ ర్ఎస్‌లో ఉన్న 15 మంది కౌన్సిలర్లు, ఇద్దరు బీజేపీ సభ్యులతో కలిపి మొత్తం 17 మందితో చైర్‌పర్సన్‌పై అవిశ్వాసాన్ని ప్రవేశ పెట్టారు. ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తీర్మానం నెగ్గకుండా చర్యలు తీసుకున్నారు. బలపరీక్షకు ముందే బీఆర్ఎస్‌లో ఉన్న శంకరయ్య, జెర్కోని బాలరాజు చైర్‌పర్సన్ వర్గంలో చేరారు. దీంతో విశ్వాస పరీక్ష నెగ్గేందుకు అవసరమైన సంఖ్యాబలం లేకపోవటంతో విశ్వాస పరీక్ష వీగిపోయింది. కాగా ఖానాపూర్ గ్రామానికి చెందిన కౌన్సిలర్ శంకరయ్య శుక్రవారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలిచిన ఆయన అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్‌లో చేరారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెట్టిన వారిలో శంకరయ్య కూడా ఉన్నారు. అవిశ్వాసానికి రెండు, మూడు రోజుల ముందు శంకరయ్య స్రవంతి వర్గంవైపు వెళ్లారు.

ధర్మం గెలిచింది..

వెనుకబడిన తరగతులకు చెం దిన తనను చైర్‌పర్సన్ పదవి నుంచి దించేందుకు బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయి ధర్మం గెలిచింది. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యం లో ఇబ్రహీంపట్నం మున్సిపా లిటీ అభివృద్ధికి కృషి చేస్తా. తనపై అవిశ్వాసం పెట్టిన వారికి ఇదో చెంప దెబ్బ లాంటి సమాధానం.

-కప్పరి స్రవంతి, మున్సిపల్ చైర్‌పర్సన్

'కల్వకుర్తి' కాల్వల పనులు పూర్తి చేయాలి

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, ఫిబ్రవరి 16 : కల్వకుర్తి ఎత్తిపో తల పథకం ఢీ-82 కాల్వల పనులను పూర్తి చేసి నిర్ణీత ఆయకట్టుకు సాగునీరు అందించా లని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్ర వారం అసెంబ్లీలో కోరారు. అదేవిధంగా వె ల్దండ, ఆమనగల్లు, మాడ్గుల మండలాల్లోని 35వేల ఎకరాలకు సాగునీరు అందించేందు కు 2017లో ఢీ-82 కాల్వల పనులను చేపట్టారని.. వెల్దండ మండలంలోని చెర్కూర్ వద్ద ఓ రైతు పొలానికి పరిహారం అందకపో వడంతో 2018లో ఈ పనులను నిలిపేశారని ఆయన సభ దృష్టికి తెచ్చారు. కాల్వల నిర్మా ణంలో భూములు కోల్పోయిన రైతులకు వెం టనే పరిహారాన్ని చెల్లించాలన్నారు. ఆమన గల్లు ప్రభుత్వ దవాఖానను 100 పడకలకు పెంచి ఆధునాతన భవనాన్ని నిర్మించాలని.. ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి గత ప్రభుత్వం రూ. 1.50 కోట్లు కేటాయించగా పనులు సగానికి పూర్తి కాగా భూవివాదం కారణంగా కేసు కోర్టులోకి వెళ్లిందని.. విద్యార్థుల భవితను దృష్టిలో ఉంచుకుని ఆ సమస్యలను వెంటనే పరిష్కరించి భవన నిర్మాణాన్ని పూర్తి చేయా లని విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రస్తావించిన సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారమయ్యేలా చూస్తానన్నారు.

లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌తోనే సస్యశ్యామలం

అసెంబ్లీలో ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్, ఫిబ్రవరి 16 : పాలమూరు -రం గారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా చౌదరి గూడ మండలంలోని లక్ష్మీదేవిపల్లి ప్రాంతంలో నిర్మించనున్న రిజర్వాయర్‌తోనే షాద్‌నగర్ నియోజ కవర్గం సస్యశ్యామలవుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించారు. శుక్ర వారం నియోజకవర్గంలో నెలకొన్న సాగు, తాగునీటి సమస్యలపై ప్రభుత్వానికి వివరించారు. పాలమూరు ఎత్తిపోతల పథకంలో భా గంగా లక్ష్మీదేవిపల్లి రిజర్వా యర్‌కు నిధులు కేటాయించి నిర్మాణం చేపడితేనే ఈ ప్రాంత రైతులు, ప్రజలకు లా భం కలుగుతుందని వివరించారు. షాద్‌నగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపు నిబంధనలు ఏ విధంగా ఉండాలో తెలుపుతూ పేదలకు ఇండ్లను పంపిణీ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన బిల్లుకు ఆమోదం తెలుపడం సంతోషకరమని అన్నారు.

కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు



కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు

రంగారెడ్డి డీఈవో సుశీందర్‌రావు

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 16 : కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు వస్తాయని.. అందువల్ల విద్యా ర్థులు నెల రోజులపాటు చదువుపై దృష్టి సారించా లని రంగారెడ్డి డీఈవో సుశీందర్‌రావు సూచించా రు. శుక్రవారం ఇబ్రహీంపట్నం వీకే కన్వెన్షన్ హాల్ లో ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం మండ లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదువుతున్న విద్యార్థుల అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల ఎదుగుదలకు పదోతరగతి పునాదిలాంటిదని.. అం దువల్ల ప్రతి విద్యార్థీ ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలన్నారు. పరీక్షల సమయం ముంచుకొస్తు న్న నేపథ్యంలో టీవీలు, సినిమాలు, క్రీడలు, ఫోన్ల కు దూరంగా ఉండాలన్నారు. కష్టపడి చదివి పదోతరగతి ఉత్తీర్ణతతో జిల్లాను రాష్ట్రంలోనే మొద టిస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సైకాలజిస్టు లక్ష్మణ్, ఇబ్రహీంపట్నం ఎంఈవో వెంకట్‌రెడ్డి, మంచాల, యాచారం ఎంఈవోలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి

శాంతిభద్రతలను కాపాడాలి

వికారాబాద్, ఫిబ్రవరి 16: శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ ఎస్పీ కార్యాలయం లో జిల్లా పోలీస్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఇటీవల బదిలీల సందర్భంగా వివిధ ప్రాంతాలకు వెళ్లిన డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు వెంటనే తమ ఠాణాల పరిధిలోని ముఖ్యమైన సమాచారాన్ని, సున్నిత, అతి సున్ని తమైన ప్రాంతాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రౌడీషీటర్లు, అనుమానితు ల గురించి తెలుసుకుని శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా చూడాలన్నారు. పోలీస్‌స్టేషన్ల పరిధుల్లో ఏమైనా సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. అనంతరం నెల రోజులకు సంబంధించిన నేరాలను అడిగి తెలుసుకున్నారు. ఫైళ్లను పెండింగ్‌లో పెట్టొద్దని.. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తూ ప్రజల్లో అవగాహన తీసుకు రావాలన్నారు. అనంతరం జిల్లా నుంచి బదిలీపై వెళ్లిన డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లకు శాలువాలు కప్పి, జ్ఞాపికలు ఇచ్చి సన్మా నించారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మేడారం జాతరకు 35 ఆర్టీసీ బస్సులు

పరిగి టౌన్, ఫిబ్రవరి 16 : మేడారంలో జరుగనున్న సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు పరిగి ఆర్టీసీ డిపో నుంచి 35 ఆర్టీసీ బస్సులను ప్రయాణికుల సాకర్యార్థం పంపిస్తున్నట్లు డిపో మేనే జర్ కరుణశ్రీ తెలిపారు.

మెడికల్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం

రంగారెడ్డి కలెక్టర్ శశాంక్

షాబాద్, ఫిబ్రవరి 16 : రంగారెడ్డి జిల్లాలోని వివిధ బస్తీ దవా ఖానల్లో విధులు నిర్వహించేందుకు మెడికల్ ఆఫీసర్ల ఉద్యోగా లకు ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ శశాంక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో 18 ఉద్యోగా లకు దరఖాస్తులు కోరుతున్నామని, ఆసక్తి గల వారు ఈ నెల 19 ఉదయం 10.30 గంటలకు పూర్తి వివరాలతో శివరాంపల్లిలోని జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో హాజరు కావాలన్నారు.

అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోండి

షాబాద్, ఫిబ్రవరి 16 : తెలంగాణ ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం(మార్చి 8) సందర్భంగా ప్రతి ఏడాది వివిధ రంగాల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన మహిళలను సత్కరిస్తు న్నట్లు రంగారెడ్డిజిల్లా సంక్షేమాధికారిణి పద్మజ శుక్రవారం ఓ ప్రక టనలో పేర్కొన్నారు. అదేవిధంగా రానున్న మార్చి 8న రాష్ట్ర స్థా యిలో తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగనున్న అంతర్జాతీ య మహిళా దినోత్సవంలో భాగంగా అవార్డుల ప్రదానం ఉం టుందని.. జిల్లాలో అర్హులైన మహిళలు ప్రతిభకు సంబంధించి ఆధారాలతో సహ కమిషనర్, స్త్రీ, శిశు సంక్షేమశాఖ, ఇంటినం-8-3-222,వెంకటేశ్వరానగర్, మధురానగర్ మెట్రోస్టేషన్ పక్క న, అమీర్‌పేట, హైదరాబాద్-500038 తమ దరఖాస్తులను ఈ నెల 20 తేదీ సాయంత్రం 5గంటల లోపు పంపించాలన్నారు.

కారు డిక్కీలోని రూ.9లక్షలు మాయం

సైదాబాద్, ఫిబ్రవరి 16: కారు డిక్కీలో పెట్టిన రూ.9లక్షల నగదు మాయమైన ఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ కథనం ప్రకారం.. మూసారాంబాగ్ సిరిపురం కాలనీలోని నివసించే రాజ్‌కుమార్ వ్యాపారి. గురువారం ఉదయం రూ.9లక్షలు తన కారు డిక్కీలో పెట్టుకొని తెలిసిన వారి పెండ్లికి వెళ్లాడు. రాత్రి ఇంటికి వచ్చిన తర్వాత కూడా డబ్బులను అలాగే కారులోనే వదిలివేశాడు. మళ్లీ శుక్రవారం కూడా మరో పెండ్లికి వెళ్లి తిరిగి వచ్చిన అనంతరం సాయంత్రం కారు డిక్కీలో పెట్టిన డబ్బుల బ్యాగ్ కనిపించకపోవటంతో మలక్‌పేట పోలీసు లకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

తాండూరు కందిపప్పు, కుసుమ నూనె పరిశీలన

ఫుడ్ ప్రాసెసింగ్, దాని అనుబంధ రంగాలను ప్రోత్సహించేందుకు అగ్రిటెక్ సౌత్ సమ్మిట్ ఎక్స్‌పో నాల్గో ఎడిషన్‌ను ఈ నెల 16-18 వరకు రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో నిర్వహిస్తున్నా రు. ఈ సమ్మేళనంలో తాండూరు కందిపప్పు, కుసుమ నూనెను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తాండూరు కంది పుప్పు, కుసుమ నూనెను పరిశీలించి శాస్త్రవేత్తలను అభినందించారు. తాండూరు కంది పప్పునకు భౌగోళిక గుర్తింపు తీసుకొచ్చేందుకు కృషి చేసిన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్‌తోపాటు సిబ్బందిని మెచ్చుకున్నారు. **-తాండూరు, ఫిబ్రవరి 16**

ఎల్లుండితో బుక్ ఫెయిర్ ఆఖరు

సిటీబ్యూరో, ఫిబ్రవరి16 (నమస్తే తెలంగాణ) : ఎల్లుండితో బుక్ ఫెయిర్ ముగియనున్నది. ఇప్పటికే పుస్తక ప్రేమికులు ఎన్టీఆర్ స్టేడియంలో కొలువుదీరిన పుస్తక ప్రదర్శనలో వారికి నచ్చిన పుస్తకాలను కొను గోలు చేస్తూ సందడి చేస్తున్నారు. శుక్రవారం రవ్వా శ్రీహరి వేదికపై పలు పుస్తకాల ఆవిష్కరణ కార్యక్ర మాలు జరిగాయి. 'యువతరం కవులు అంతరంగ ఆవిష్కరణ' అంశంపై నేటితరం యువ కవులతో చర్చా కార్యక్రమం జరిగింది. జీవితం లేకుండా కవి త్వం లేదని కాళోజీ అవార్డు గ్రహీత అమ్మంగి వేణు గోపాల్ అన్నారు. సాహిత్యంలోని అన్ని ప్రక్రియల ద్వారా యువతరం, నవతరం కవులు గళమెత్తాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసేన్, గౌరీ శంకర్, కవి యాకూబ్, నారాయణరెడ్డి, చరణ్, రాము, కల్యాణి, శ్రీనిధి విప్లవశ్రీ, అనూష తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాల వికాస్ కార్యక్రమంలో భాగంగా చిమ్మపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాటలు, పద్యాల పోటీల్లో విద్యార్థులు పాల్గొని ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అనంతరం మిస్టర్ చోగా పేరుగాంచిన ప్రముఖ బాల సాహితీవేత్త చొక్కాపు వెంకటరమణ ప్రదర్శించిన ఫన్నీ మ్యాజిక్ షో సందర్శకులను విశే షంగా ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను బుక్‌ఫెయిర్ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్ ప్రదానం చేశారు.

కరెంట్ షాక్ తప్పదా?

అరకొర చర్యలతో సమ్మర్ యాక్షన్ ప్లాన్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 16 (నమస్తే తెలంగాణ): వేసవి ఆరంభంలోనే ఎండలు దంచి కొడుతున్నాయి. ఎండల తీవ్రత పెరిగే కొద్దీ కరెంటు వినియోగం గణనీయంగా పెరుగుతున్నది. ఇందుకు అనుగుణంగా కార్యాచరణ సిద్ధం చేసుకోవాల్సిన విద్యుత్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటి వరకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ పేరుతో ఈనెల 10 వరకు చెట్ల నరికివేతకే పరిమితమయ్యారు. వేసవిలో డిమాండుకు అనుగుణంగా నిరంతర నాణ్యమైన విద్యుత్ కోసం ప్రత్యేకంగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్లలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్లతో పాటు కొత్త లైన్లు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇవన్నీ వేసవికి ముందుగానే ఏర్పాటు చేయకపోతే గ్రేటర్‌కు వేసవిలో విద్యుత్ షాక్ తప్పని పరిస్థితి ఉన్నది. పెరుగుతున్న విద్యుత్ డిమాండుకు అనుగుణంగా కార్యాచరణ లేకపోవడంతో సరఫరాలో అంతరాయాలు వినియోగదారులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి.

సీఎండీ సమీక్ష..

ఫిబ్రవరి నెల ప్రారంభం నుంచే చలి తీవ్రత తగ్గి.. ఎండలు క్రమంగా ప్రారంభమయ్యాయి. విద్యుత్ డిమాండుకు అనుగుణంగా పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, అదనపు లైన్ల ఏర్పాటు, ట్రాన్స్‌ఫార్మర్ల కేపాసిటీ పెంచడం వంటి చర్యలు చేపట్టేందుకు అధికారులు కార్యాచరణ సిద్ధం చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎండీ నుంచి మొదలు కొని డైరెక్టర్ల వరకు అందరూ మారడం.. ప్రభుత్వ హామీల్లో ఒకటైన ఉచిత విద్యుత్ పథకం అమలుపైనే అధికార యంత్రాంగమంతా దృష్టి సారించి పనిచేయడం వల్ల కూడా వేసవి కార్యాచరణపై దృష్టి పెట్టలేదు. ఇప్పటికే ఈ ప్రక్రియ ఆలస్యమవ్వగా.. టీఎస్ఎన్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ శుక్రవారం డిస్కం పరిధిలోని డైరెక్టర్లు, సీజీఎంలు, ఎస్ఈలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వేసవి కార్యాచరణను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేలా చూడాలని ఆదేశించారు.

1500 ట్రాన్స్ ఫార్మర్లు అవసరం...

వేసవిలో నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలంటే ప్రస్తుతం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు అదనంగా సుమారు 1500 ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. సబ్ స్టేషన్లలో సుమారు 45 అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, కొత్తగా 450 కి.మీ మేర విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. డిస్కం పరిధిలో సింహభాగం విద్యుత్ వినియోగం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 9 సర్కిళ్లలోనే ఉంటుంది. ఎక్కువ వినియోగం శివారు సర్కిళ్లయిన సైబర్ సిటీ, రాజేంద్రనగర్, సరూర్‌నగర్, మేడ్చల్, హబ్సిగూడలో ఉంది. కోర్ సిటీలోని సర్కిళ్లయిన బంజారాహిల్స్, హైదరాబాద్ సెంట్రల్, హైదరాబాద్ సౌత్‌లలో తక్కువ డిమాండు ఉంటుందని అధికారులు గుర్తించారు. దీనికి అనుగుణంగానే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్ స్టేషన్‌లలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, కొత్త లైన్లను ఫిబ్రవరి నెలాఖరు నాటికి ఏర్పాటు చేయాల్సి ఉండేది. గ్రేటర్ పరిధిలో ప్రస్తుతం 60 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వేసవి డిమాండుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలంటే సుమారు సుమారు రూ. 500 కోట్లకు పైనే వ్యయమవుతుందని అంచనా. వీటికి తోడు ప్రతి నెలా వేల సంఖ్యలోనే కొత్త కనెక్షన్లు తీసుకుంటున్నారు. ఇలా వేసవి కాలమైన మార్చి, ఏప్రిల్-మే నాటికి అంతరాయం లేదని విద్యుత్‌ను సరఫరా చేయాలంటే ముందుగానే అన్ని రకాల సామగ్రిని సిద్ధం చేసుకోవాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంది.

నగల దుకాణం దొంగలు దొరికారు

సైదాబాద్, ఫిబ్రవరి 16: బంగారు నగల షాపు లో పట్టపగలే చోరీ చేసిన కేసును పోలీసులు ఛేదించారు. దోపిడీకి పాల్పడిన ముగ్గురు నింది తులను 16 గంటల్లోనే గుర్తించి అరెస్ట్‌చేశారు. నిందితుల నుంచి రూ.24 లక్షల విలువజేసే 330.84 గ్రాముల బంగారు, వెండి ఆభరణాలు, 3 ద్విచక్ర వాహనాలు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం సైదాబాద్ లోని సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరా లను డీసీపీ ధరావత్ జానకి వెల్లడించారు. ముం బైకి చెందిన నజీమ్ అజీజ్ కోటాడియా (36), ఉత్తర ప్రదేశ్‌కు చెందిన షౌకత్ రైనీ (19) ర్యా పిడో రైడర్, వారిస్ (18) ర్యాపిడో రైడర్లుగా పని చేస్తున్నారు. జల్సాలకు అలవాటు పడి.. ఈజీగా డబ్బులు సంపాదించాలనే దురాశతో వీరంతా కలిసి అక్బర్‌బాగ్ చౌరస్తాలోని కిస్నా జ్యూవలర్స్ షాపులో బుధవారం దోపిడీకి పాల్పడ్డారు.

అసలేం జరిగింది..

నజీమ్ అజీజ్ కోటాడియా ర్యాపిడో డ్రాప్ చేయ డానికి కిస్నా జ్యూవలరీ షాపు వద్దకు వచ్చాడు. అప్పుడు షాపులో ఒకే వ్యక్తి ఉండటాన్ని గమనిం చారు. ఎలాగైనా దోపిడీ చేయాలనే తన ఆలోచ నలను షౌకత్ రైనీ, వారిస్‌కు చెప్పటంతో వారు ఆసక్తి చూపించారు. ముగ్గురు షాపు వద్దకు వచ్చి పరిస్థితిని పరిశీలించారు. ఈ దుకాణంలో చోరీకి ప్లాన్‌చేసి.. రెక్కీ కూడా నిర్వహించి, అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. ఆ అవకాశం బుధ వారం వచ్చింది. షాపులో యజమాని కుమా రుడు షాజీ ఉర్ రెహ్మాన్ ఒక్కడే ఉండటాన్ని నేర గాళ్లు గమనించారు. పథకం ప్రకారం ముఖాలకు మాస్కులు ధరించారు. నిందితుల్లో ఒకరు దుకా ణంలోకి వెళ్లి నగలు కొనుగోలు చేస్తున్నట్లు నటి స్తుండగా.. నజీమ్ అజీజ్ కోటాడియా తన వద్ద ఉన్న కత్తితో దుకాణంలో షాజీ ఉర్ రెహ్మాన్‌పై దాడిచేసి నగలతో ఉడాయించారు. గాయపడ్డ షాజీ ఉర్ రెహ్మాన్ దోపిడీ ఘటనపై తన తండ్రికి, పోలీసులకు సమాచారమిచ్చి, ఫిర్యాదు చేశారు. దోపిడీ తర్వాత నిందితులు తమ ద్విచక్ర వాహ నాలపై అబిడ్స్‌లోని తాజ్ హోటల్‌కు చేరుకొని.. అక్కడే వాహనాలు పార్కింగ్ చేసి సికింద్రాబాద్ వైపు వెళ్లారు. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసు లకు సాంకేతిక సహకారంతో క్లూస్ లభించాయి. దోపిడీకి పాల్పడ్డ ముగ్గురు నిందితుల కదలికలను సీసీ కెమెరాల ఫుటేజీ ద్వారా గుర్తించి, నిఘా పెట్టి అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ. 24 లక్షల విలువైన 330. 84 గ్రాముల బంగారం, 124.19 గ్రాముల వెండి ఆభరణాలు, 3 ద్విచక్ర వాహనాలు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన సౌత్-ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్, చాదర్‌ఘాట్ క్రైం పోలీసులను డీసీపీ అభి నందించారు. నిందితులను రిమాండ్‌కు తరలిం చినట్టు డీసీపీ పేర్కొన్నారు. ఈ మీడియా సమా వేశంలో సౌత్-ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ డీసీపీ అందె శ్రీనివాస్‌రావు, సౌత్-ఈస్ట్ జోన్ అదనపు డీసీపీ జి. మనోహర్, మలక్‌పేట డివిజన్ ఏసీపీ శ్యామ్ సుందర్, సౌత్-ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సైదాబాబు, చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ ప్రకాశ్ రెడ్డి, డీఐ సంజీవ్ పాల్గొన్నారు.

లక్ష్యసాధనకు పట్టుదల తోడైతే విజయాన్ని ఎవరూ ఆపలేరని వీరభోగ వసం తరాయలు సేవా ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ వీరభోగ వసంతరాయలు అన్నా రు. శుక్రవారం కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ మోటివేటర్ వేణు